ఆంధ్రజ్యోతి
నాగర్‌కర్నూల్ 7
ఆదివారం 12 మే 2024





మద్యం దుకాణాలు సీజ్

ఆత్మకూరు,మే11: ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు శనివారం సాయంత్రం ఐదు గంటలకు ఆత్మకూరు ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని మూడు వైన్స్ షాపులను సీజ్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తే శాశ్వతంగా లైసెన్స్ రద్దు చేయడమే కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ ఎస్ఐ తెలిపారు. ఎన్నికల అనంతరం మళ్లీ ప్రారంభించుకోవచ్చని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎక్సైజ్ హెడ్‌కానిస్టేబుల్ ఎండి కదిర్, మహమ్మద్ పాషాలు పాల్గొన్నారు.

పదేళ్లు వంచనకు గురిచేసిన పాలకులను శిక్షించాలి

- ప్రముఖ సామాజిక విశ్లేషకుడు పరకాల ప్రభాకర్

పాలమూరు, మే11 : పదేళ్లు వంచనకు గురిచేసిన పాలకులను శిక్షించాలని ప్రముఖ సామాజిక విశ్లేషకులు పరకాల ప్రభాకర్ ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎస్.ఎం ఫంక్షన్‌హాలులో పదేళ్ల పాలనలో 'ప్రజా జీవితం-దేశ భవిష్యత్తు' అనే అంశంపై రాజ్యాంగ పరిరక్షణ కమిటీ, తెలంగాణ ప్రజా జేఏసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. పదేళ్లగా దేశాన్ని పాలిస్తున్న బీజేపీ భారత ప్రజలను వంచనకు గురిచేసిందన్నారు. రక్తసంబంధీకుల్లా ప్రేమగా ఉన్న భారత ప్రజల మధ్య మత చిచ్చును రేపి రక్తపాతం సృష్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మతం మాటున నిత్యావసర వస్తువుల ధరలను విపరీతంగా పెంచారన్నారు. బీజేపీ ఎన్నికల్లో మతాన్ని అస్త్రంగా ఉపయోగిస్తున్నారని విమర్శించారు. అటువంటి పాలకులను శిక్షించడమా.... మళ్లీ గద్దెనెక్కించడమా ప్రజల చేతుల్లోనే ఉందన్నారు. మతోన్మాదులను శిక్షించకుంటే వాళ్లు మొత్తం భారత ప్రజలను శిక్షిస్తారని ఆందోళన వ్యక్తం చేశారు. మణిపూర్‌లో స్త్రీలను వివస్త్రాలు చేయడం, నాగరిక సమాజానికి మాయని మచ్చగా మిగిలిందన్నారు.


సదస్సులో మాట్లాడుతున్న ప్రముఖ సామాజిక విశ్లేషకులు పరకాల ప్రభాకర్

భారత ప్రజలు మతోన్మాదం నుంచి బయట పడితేనే రాబోయే తరాలకు ఈ దేశంలో జీవించే యోగ్యత కలిగి ఉంటుందన్నారు. ఉర్దూ పత్రిక సంపాదకులు జనాబ్ అమెర్ అలీఖాన్ మాట్లాడుతూ ఈనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతీ ఒక్కరు ఓటు వేయాలని పిలుపునిచ్చారు. మనం వేస్తున్న ప్రతి ఓటు దేశ భవిష్యత్తును ప్రతి ఫలిస్తుందని తెలిపారు. తెలంగాణ మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ మాట్లాడుతూ దేశంలో జరుగుతున్న ఎన్నికలు రాజకీయ పార్టీల మధ్యన కాదని, నియంతృత్వ బీజేపీకి సబ్బండ భారతీయులకు మధ్య జరుగుతున్న ఎన్నికలన్నారు. తెలంగాణ ప్రజా జేఏసీ కో-కన్వీనర్ కె.రవిచంద్ర మాట్లాడుతూ భారత సమాజంలో బీజేపీ వెదజల్లిన విషం కడగడం కోసం అనేక ఏళ్లు పడుతుందన్నారు. పాలమూరు అధ్యయన వేదిక ఉమ్మడి జిల్లా కన్వీనర్ యం.రాఘవచారి మాట్లాడుతూ పదేళ్లకాలంలో ప్రజాస్వామ్యవాదులను మేధావులను నిర్బంధం ద్వారా జైల్లో పెట్టారని, ప్రజల వైపు మాట్లాడే అనేకమందిపై ఉపా కేసులు నమోదు చేశారన్నారు. సమావేశంలో టీఎఫ్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎం ఖలీల్, నాయకులు హనీఫ్‌అహ్మద్, సుధాకర్, షేక్‌సిరాజ్, షేక్‌అబ్దుల్లా, మైలానా తాజముల్, షేక్‌అబ్దుల్లా, మౌలానా తాజముల్, జనజ్వాల, లక్ష్మణ్‌గౌడ్, గట్టన్న , మోసిన్‌ఫాషా ఖాద్రి, తిమ్మప్ప, శ్రీశైలం, వెంకటేశ్వర్లు, పద్మావతి పాల్గొన్నారు.

చిన్నారి గొంతులో ఇరుక్కున్న క్యారెట్ ముక్క

- 48 గంటలు శ్రమించి ప్రాణగండం తప్పించిన వైద్యులు

కొత్తకోట, మే 11 : ఓ చిన్నారి గొంతులో క్యారెట్ ముక్క ఇరుక్కోని ప్రాణ పాయస్థితిలో ఉండగా, వైద్యులు 48 గంటలు శ్రమించి ప్రాణగండం తప్పించిన సంఘటన వనపర్తి జిల్లా కొత్తకోట మండలంలో చోటు చేసుకుంది. శనివారం పట్టణంలోని రాహుల్ మల్టీస్పెషాలిటీ ఆస్పత్రి డాక్టర్ హరిన్‌రెడ్డి తెలిపిన వివరాల మేరకు.. పట్టణంలోపి ఫిజా (3) రెండు రోజుల కిందట ఇంట్లో క్యారెట్ ముక్కను నోట్లో పెట్టుకుంది. మింగలేక పోవడంతో గొంతులోనే ఇర్కుంది. ఉపిరి ఆడక చిన్నారి అస్వస్థతకు గురైంది. గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం రాహుల్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. పరిశీలించి డాక్టర్ హరిన్‌రెడ్డి తన బృందంతో సీపీఆర్ చికిత్స చేశారు. నోటిలోకి గొట్టం వేసి ఆక్సిజన్ అందించారు. స్కానింగ్‌తో ఏదోముక్క చిక్కునట్లు గుర్తించారు. బ్రాంకో స్కోప్ సహాయంతో ముక్కను తొలగించి వెంటిలెటర్‌పై వైద్యం అందించారు. 48 గంటల అనంతరం ఫిజా ఆరోగ్యం మెరుగు పడడంతో శనివారం డిశ్చార్జి


క్యారెట్ ముక్కను తొలగించే ప్రయత్నం చేస్తున్న వైద్య బృందం

చేశారు. ఫిజాకు పునర్జన్మ ప్రసాదించిన చిన్నపిల్లల డాక్టర్ మనీషారెడ్డి, పల్మానాలజిస్ట్ డాక్టర్ వెంకట్‌రెడ్డిలకు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

పీవీటీజీ గురుకుల పాఠశాలలో నేరుగా ప్రవేశాలు

మన్ననూర్, మే11: మన్ననూరు ఆదివాసీ బాలుర గిరిజన గురుకుల విద్యాల యం(పీవీటీజీ)లో 2024-25 విద్యా సంవత్సరంలో 3 నుంచి 9వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లను నేరుగా భర్తీ చేయనున్నట్లు ప్రిన్సిపాల్ నిమ్మల పద్మావతి తెలిపారు. ఆసక్తి గల చెంచు విద్యార్థులు నేరుగా ప్రవేశాలు పొందాలని కోరారు.

హత్యాయత్నం కేసులో నిందితుల రిమాండ్

- 24 గంటల వ్యవధిలో కేసును ఛేదించిన పోలీసులు

- వివరాలు వెల్లడించిన ఎస్ఐ శ్రీహరి



సోలీపూర్‌లో హత్యాయత్నం చేసిన నిందితులతో ఎస్ఐ శ్రీహరి

ఖిల్లాఘణపురం, మే11: వనపర్తి జిల్లా ఖిల్లాఘణపురం మండలం సోలీపూర్ గ్రామంలో మంగనూరు చంద్రమ్మపై శుక్రవారం తెల్లవారు జామున హత్యాయత్నం చేసిన కేసును పోలీసులు 24 గంటల్లో ఛేదించారు. నిందితులు మీసాల బాలరాజు, మంగనూరు మహేష్‌లను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. శనివారం ఎస్ఐ శ్రీహరి తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన మంగనూరు చంద్రమ్మపై హత్యాయత్నం చేసిన సమయంలో కుక్కలు మొరగకపోవడంతో తెలిసినవాళ్లే అఘాయిత్యానికి పాల్పడి ఉంటారనే కోణంలో దర్యాప్తు చేశారు. ఇంటి పక్కనే ఉండే పాలివాళ్లు మంగనూరు గ్యాస్ కుర్మయ్య కుమారుడు నరేష్‌కు కాలికి గాయం కావడంతో మూడు రోజుల క్రితం మృతి చెందాడు. ఆరు నెలల క్రితం గ్యాస్ కుర్మయ్య భార్య సూర్యమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. వరుసగా ఇంటిలో మరణాలు సంభవిస్తున్నాయని గ్యాస్ కుర్మయ్య కుటుంబసభ్యులు గద్దె దగ్గర విచారణ చేయగా పాలివాళ్లు చేతబడి చేస్తున్నారని తెలిపారు. దాంతో మంగనూరు చంద్రమ్మ చేతబడి చేయడం వల్లే కుటుంబంలో వరుస మరణాలు జరుగుతున్నాయని అనుమానించి కుర్మయ్య కుమారుడు మంగనూరు మహేష్ అతడి బావమరిది మీసాల బాలరాజు హత్య చేయడానికి ప్రయత్నించారు. మృతి చెందిన నరేష్ బట్టలు వేసుకుని చంపితే నరేష్ ఆత్మ సంతోషిస్తుందని మంగనూరు మహేష్‌ను కాపలా ఉంచి మద్యం మత్తులో మీసాల బాలరాజు నిద్రలో ఉన్న చంద్రమ్మ నోరు మూసి కమ్మ కత్తితో చెవి, గొంతుపై ఇష్టారీతిగా దాడి చేసి తీవ్రంగా గాయపరిచి మృతి చెందిందని భావించి పరారయ్యాడు. దాడికి పాల్పడిన కమ్మ కత్తి, ధరించిన బట్టలను బ్యాగ్‌లో పెట్టి వనపర్తి చెరువులో పడేశారు. పోలీసులు అనుమానంతో వీరిని అదుపులోకి తీసుకొని విచారించగా చేతబడి చేసిందని చంద్రమ్మపై హత్యాయత్నం చేసినట్లు నిందితులు బాలరాజు, మహేష్ ఒప్పుకున్నారు. హత్య చేయడానికి ఉపయోగించిన కత్తిని , బట్టలను వనపర్తి చెరువు నుంచి పోలీసులు సేకరించారు. కేసును 24 గంటల్లో ఛేదించి నిందితులను అదుపులోకి తీసుకున్న కొత్తకోట సీఐ రాంబాబు, ఎస్ఐ శ్రీహరి, కానిస్టేబుల్ లింగం, ఆంజనేయులు, రమేష్, హోంగార్డు శ్రావణ్‌లను ప్రజాప్రతినిధులు, సోలీపూర్ గ్రామస్థులు అభినందించారు.

వాహనాల తనిఖీల్లో నగదు పట్టివేత


నర్వలో పట్టుబడిన నగదుతో పోలీసులు

నర్వ, మే 11 : నారాయణపేట జిల్లా నర్వ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం చౌరస్తాలో శనివారం పోలీసులు, ఎస్ఎస్‌టీ టీమ్ సభ్యులు వాహనాలు తనిఖీ నిర్వహించారు. మహాలక్ష్మి వైన్స్‌కు చెందిన పవన్‌రెడ్డి, శంకర్‌రెడ్డిల వాహనంలో రూ. ఏడు లక్షలు నగదు పట్టుబడింది. వైన్స్ షాపునకు చెందిన డబ్బులు అని తెలిపినా ఎలాంటి రశీదు లేకపోవడంతో డబ్బులను సీజ్ చేసి గ్రీవెన్స్ సెల్‌కు పంపినట్లు నర్వ ఎస్ఐ కుర్మయ్య తెలిపారు. కార్యక్రమంలో ఏఎస్ఐ రాజేష్, సిబ్బంది పాల్గొన్నారు.

యన్మన్‌గండ్ల సమీపంలో...

నవాబ్‌పేట: మహబూబ్‌నగర్ జిల్లా నవాబ్‌పేట మండలంలోని యన్మన్‌గండ్ల సమీపంలో శనివారం ఉదయం కారులో తరలిస్తున్న సుమారు రూ. ఐదు లక్షల నగదును ఎన్నికల పరిశీలకులు స్వాధీనం చేసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. మండలానికి చెందిన ఓ ప్రజాప్రతినిధికి సంబంధించిన కారులో డబ్బు తరలిస్తున్నట్లు పక్కా సమాచారంతో అధికారులు దారి కాచి పట్టుకున్నట్లు తెలిసింది. అయితే కారులో డ్రైవర్ మాత్రమే ఉన్నట్లు తెలిసింది. స్వాధీనం చేసుకున్న డబ్బును జిల్లా కేంద్రానికి తీసుకెళ్లినట్లు సమాచారం. అయితే డబ్బు పట్టుబడిన విషయం వాస్తవమేనని స్థానికులు తెలిపారు. కానీ, పట్టుకున్న అధికారులు ఎవరు, పట్టుబడిన డబ్బు ఎంత అనే పూర్తి విషయాలు తెలియాల్సి ఉన్నది.

తనిఖీల్లో మద్యం పట్టివేత

అలంపూర్ చౌరస్తా, మే 11: ఉండవల్లి మండల పరిధిలోని పుల్లూరు టోల్‌ప్లాజా వద్ద జాతీయరహదారిపై తనిఖీలు ముమ్మరం చేశారు. శనివారం వివిధ ప్రాంతాలకు తరలిస్తున్న మద్యం పట్టుబడినట్లు ఎస్సై శ్రీనివాస్‌నాయక్ తెలిపారు. పుల్లూరు గ్రామానికి చెందిన ఈ నరేష్‌గౌడు అనే వ్యక్తి బైక్‌పై తరలిస్తున్న 17.55లీటర్ల మద్యం విలువ రూ.14534లు, నంద్యాలకు చెందిన శివకుమార్‌రెడ్డి అనే వ్యక్తి కారులో తరలిస్తుండగా 18.100లీటర్ల మద్యం విలువ రూ. 11960లు, కర్నూలు నగరంలోని సంతోష్‌నగర్‌కు చెందిన దూదేకుల రసుల్ అనే వ్యక్తి బైక్‌పై పంటపొలాలమీదుగా కర్నూలు వైపు తరలిస్తుండగా 8.640లీటర్ల, రూ.8640లు విలువ గల మద్యం సీసాలను తనిఖీల్లో పట్టుకున్నారు. ఇక ఫ్లయింగ్ స్కాడ్ ఆధ్వర్యంలో ఉండవల్లి మండల కేంద్రంలో జె వెంకటేశ్వర్లు అనే వ్యక్తి ఇంటి సమీపంలో అక్రమంగా నిల్వ ఉంచిన 25.920లీ, విలువ రూ.27360,గల మద్యం స్వాధీనం చేసుకున్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్ ఇన్‌చార్జి లింగేశ్వరబాబు చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

దేవరకద్ర, మే 11: ఎలాంటి అనుమతులు లేకుండా ఫిల్టర్ ఇసుకను అక్రమంగా తరలిస్తుండగా పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నాగన్న తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర మండల పరిధిలోని అడవి అజీలాపూర్ గ్రామ సమీప వాగులో ఫిల్టర్ ఇసుక తయారు చేస్తుండగా గమనించిన గ్రామస్థులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. దాంతో పోలీసులు ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

గుడి మల్కాపూర్ గ్రామ సమీపంలో..

హన్వాడ: మహబూబ్‌నగర్ జిల్లా హన్వాడ మండలంలోని గుడి మల్కాపూర్ గ్రామ సమీపంలో శనివారం తెల్లవారుజామున ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెంకటేష్ తెలిపారు. నవాబ్‌పేట మండలం సాకల్‌పల్లి గ్రామానికి చెందిన శంకర్‌నాయక్ ట్రాక్టర్‌గా గుర్తించి అతడిపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

ఉపాధి హామీ పనుల వద్దే ప్రచారం

- 15 రోజులుగా కూలీల వద్దకే వివిధ పార్టీల నాయకులు

- ముగిసిన పార్లమెంట్ ఎన్నికల ప్రచారపర్వం

అచ్చంపేట, మే 11 : వేసవిలో రైతులకు, రైతు కూలీలకు వ్యవసాయ పనులు లేకపోవడంతో అధికసంఖ్యలో ఉపాధి హామీ పనుల కోసం వెళ్తున్నారు. దాంతో గ్రామాలు ఉదయం సగానికి పైగా ఖాళీగా ఉంటున్నాయి. ఈ నేపథ్యంలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారానికి వచ్చే నాయకులకు గ్రామాలలో ప్రజలు లేక బోసిపోవడం కనిపిస్తున్నాయి. ఈ క్రమంలో గ్రామ ప్రజలు పనిచేసే చోటికే వివిధ పార్టీల నాయకులు వెళ్లి కూలీలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేసుకొని ఓట్లు వేయాలని అభ్యర్థిస్తూ తమ పార్టీ అధికారంలోకి వస్తే చేయబోయ్యే మేనిఫెస్టోను వివరించారు. కొన్ని పార్టీల నాయకులు ముందస్తుగా కూలీలకు సమాచారం ఇచ్చి కూలీడబ్బులు చెల్లిస్తామని మాట తీసుకొన్నాకనే ప్రచారంలో పాల్గొంటున్నారు. ఏది ఏమైనా ఈ పార్లమెంట్ ఎన్నికల సందడి గ్రామాల్లో కనిపించనేలేదని చెప్పవచ్చు.


ఉపాధి కూలీల వద్ద సంక్షేమ పథకాలు వివరిస్తున్న కాంగ్రెస్ నాయకుడు మోపతయ్య

నాగర్‌కర్నూల్‌ను.. టూరిజం హబ్‌గా చేస్తాం

- వనపర్తిలో నిర్వహించిన బీజేపీ జనసభలో కేంద్ర హోం మంత్రి అమిత్‌షా





భరత్‌ను గెలిపించాలని కోరుతున్న అమిత్‌షా; సభకు హాజరైన ప్రజలు

మహబూబ్‌నగర్, మే 11 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): నల్లమల అటవీ ప్రాంతం, కృష్ణానదితో ఎన్నో సుందర ప్రదేశాలు ఉన్న నాగర్‌కర్నూల్ పార్లమెంట్‌ను టూరిజం హబ్‌గా మారుస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా హామీ ఇచ్చారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ మైదానంలో శనివారం నిర్వహించిన బీజేపీ జన సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ప్రజల కోసం కేంద్ర ప్రభుత్వం ఎన్నో పనులు చేసిందని అన్నారు. రూ.820 కోట్లతో కల్వకుర్తి నుంచి నంద్యాల వరకు జాతీయ రహదారిని మంజూరు చేసిందని, రూ.1,100 కోట్లతో కృష్ణానదిపై సోమశిల వద్ద ఐకానిక్ బ్రిడ్జిని నిర్మిస్తున్నామని తెలిపారు. జోగుళాంబ ఆలయాన్ని రూ.100 కోట్లతో ప్రసాద్ స్కీం కింద అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. అయుష్మాన్ భారత్, ఉజ్వల, కిసాన్ సమ్మాన్ యోజన పథకాల కింద పార్లమెంట్ పరిధిలో లక్షల మంది లబ్ధిపొందుతున్నారన్నారు. నియోజకవర్గం అభివృద్ధి చెందాలన్నా.. ప్రపంచ వ్యాప్తంగా దేశానికి గౌరవమైన స్థానం లభించాలన్నా.. కేంద్రంలో మోదీ సర్కారు ఉండటం అనివార్యమన్నారు. తెలంగాణలో 10 కంటే ఎక్కువ సీట్లు గెలిపిస్తే.. జాతి వ్యతిరేక కాంగ్రెస్ పార్టీని కట్టడి చేసి, అభివృద్ధి చేయడం సాధ్యమవుతుందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీకి ఏటీఎంగా మార్చారని అన్నారు. రాజ్యాంగ వ్యతిరేకంగా రాష్ట్రంలో ముస్లింలకు ఇచ్చిన నాలుగు శాతం రిజర్వేషన్లను బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత రద్దు చేసి.. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు పంచుతామని స్పష్టం చేశారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నుంచి భరత్‌ప్రసాద్‌ను గెలిపించాలని కోరారు. అంతకు ముందు వనపర్తి జడ్పీచైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి, జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి మాట్లాడారు. సభలో బీజేపీ అభ్యర్థి పోతుగంటి భరత్‌ప్రసాద్, నాగర్‌కర్నూల్ ఎంపీ రాములు, మాజీ ఎమ్మెల్సీ జనార్దన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రావుల రవీంద్రనాథ్‌రెడ్డి, ప్రభారి ఎడ్ల అశోక్‌రెడ్డి, వనపర్తి జిల్లా అధ్యక్షుడు డి. నారాయణ, రాష్ట్రకార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్‌రెడ్డి, సబ్బిరెడ్డి వెంకట్‌రెడ్డి, మున్నూరు రవీందర్, గద్వాల అధ్యక్షుడు ఎస్ రాంచంద్రారెడ్డి, వనపర్తి ప్రధాన కార్యదర్శి అక్కల రామన్‌గౌడ్, బచ్చురాము, జ్యోతి పాల్గొన్నారు.

రాష్ట్ర సంపదను ప్రజలకు పంచుతాం

- పెబ్బేరు కార్నర్ మీటింగ్‌లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



మాట్లాడుతున్న భట్టి విక్రమార్క; చిత్రంలో మల్లు రవి, మేఘారెడ్డి, చిన్నారెడ్డి

పెబ్బేరు, మే 11 : ప్రజా ప్రభుత్వం రాష్ట్ర సంపదను ప్రజలకు పంచుతుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. శనివారం పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా చివరి రోజు వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణంలో జరిగిన కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. కొట్లాడి సాధించుకున్న రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంపదను వారికే పంచుతుందని అన్నారు. రాష్ట్ర ప్రజల భవిష్యత్తు గురించి కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచిస్తుందని, పదేళ్లుగా దొర చేతుల్లో బానిసలుగా బతికామని, ఆత్మ గౌరవం లేకుండాపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో గద్దెనెక్కిన కేసీఆర్ కుటుంబం రాష్ట్రాన్ని దోచుకుందని అన్నారు. మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించారని, వారి ఆశలకు అనుగుణంగా ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తప్పక అమలు చేస్తామని అన్నారు. రైతు బాగుంటేనే గ్రామం, దేశం బాగుంటుందని, ఎంత కష్టమైనా రైతులకు సాగునీరు అందించి కాపాడుకుంటామని అన్నారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో 14 ఎంపీ స్థానాలు గెలువబోతున్నామని, దేశంలో ఇండియా కూటమి అధికారంలోకి వచ్చి రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి అవుతారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు మాత్రమే అవుతుందని, అప్పుడే ఒక ఆయన బస్సు యాత్ర చేపట్టి సోళ్లు కబుర్లు చెబుతూ తిరుగుతున్నాడని కేసీఆర్‌ను ఉద్దేశించి అన్నారు. పెబ్బేరు పట్టణంలో 30 పడకల ఆసుపత్రి, రెవెన్యూ డివిజన్ చేయడానికి సహకరిస్తామని అన్నారు. భవిష్యత్తులో పెబ్బేరు నియోజక వర్గ అవకాశం ఉందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లు రవిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, ఎమ్మెల్యే మేఘారెడ్డి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్‌యాదవ్, నాయకులు శ్రీనివాస్‌గౌడ్, విజయవర్ధన్‌రెడ్డి, వెంకట్ రాములు, రంజిత్‌కుమార్, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మహిళ ఆత్మహత్యాయత్నం

నవాబ్‌పేట, మే 11: ప్రైవేటు బ్యాంక్ ఒత్తిళ్లకు తాళలేక నవాబ్‌పేట మండలం దర్పల్లి గ్రామానికి చెందిన బాలమణి ఆత్మహత్యాయత్నం చేసింది. కుటుంబీకుల వివరాల ప్రకారం.. బాలమణి ఇంటి పేరుమీద కూతురు నర్సమ్మ పాలమూరులోని ఓ ప్రైవేట్ బ్యాంకులో రూ.తొమ్మిది లక్షల రుణం తీసుకుంది. వాయిదాలు చెల్లింపులో జాప్యం జరగడంతో బ్యాంకు అధికారులు బాలమణి ఇంటికి వచ్చి, ఒత్తిడి చేశారు. బాలమణి కూతురుకు తెలిపినా స్పందించకపోవడంతో శనివారం పురుగుల మందు తాగింది. జిల్లా ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి ఆందోళనకరంగా ఉందని వైద్యులు తెలిపారు.

కొల్లాపూర్‌కు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క రాక

- మంత్రి జూపల్లి నివాసంలో తేనేటి విందు



జూపల్లి క్యాంపు కార్యాలయం వద్ద ఉప ముఖ్యమంత్రి మల్లుభట్టి విక్రమార్క

కొల్లాపూర్, మే 11 : తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లుభట్టి విక్రమార్క శనివారం సాయంత్రం కొల్లాపూర్ పట్టణానికి వచ్చారు. పట్టణంలోని మంత్రి జూపల్లి కృష్ణారావు క్యాంపు కార్యాలయానికి చేరుకుని మల్లుభట్టి విక్రమార్కకు మంత్రి జూపల్లి, ఇరిగేషన్ చైర్మన్ చింతలపల్లి జగదీశ్వర్‌రావు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన తేనేటి విందులో పాల్గొన్నారు. ఉప ముఖ్యమంత్రి మల్లుభట్టి విక్రమార్క మాట్లాడుతూ ఈ నెల 13న జరిగే ఎంపీ ఎన్నికల పోలింగ్‌పై కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. కాంగ్రెస్ నాయకులంతా సమిష్టిగా పని చేసి ప్రజలను చైతన్యం చేసి ప్రతీ ఒక్కరు ఎంపీ ఎన్నికల్లో ఓటు హ క్కు వినియోగించేలా కార్యకర్తలు కృషి చేయాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ చేప ట్టిన సంక్షేమ పథకాలను, ఆరు గ్యారెంటీలను ప్రజలకు వివరించాలని మండల ప్రజాప్రతినిధులకు, మునిసిపల్ కౌన్సిలర్లకు మల్లుభట్టి విక్రమార్క దిశానిర్దేశం చేశారు.

బీజేపీ నాయకులు మతం పేరు చెబుతున్నారు...



రోడ్‌షోలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

అచ్చంపేట, మే 11: బీజేపీ నాయకులు ప్రజలకు ఏమి పథకాలు ఇస్తామని చెప్పడం లేదు.. మతం పేరు చెప్పి ఓట్లు అడుగుతున్నారని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలో రోడ్ షో నిర్వహించారు. పార్లమెంట్ అభ్యర్థి మల్లురవి సతీమణి రాజభాన్సిదేవి పాల్గొని మాట్లాడారు. దేశం కోసం రాహుల్ గాంధీ 6వేల కిలో మీటర్లు పాదయాత్ర చేసి ప్రజల కష్టాలు తెలుసుకున్నారన్నారు. కాంగ్రెస్ నాయకులు రాజేందర్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంలో యాదవులకు పెద్దపీట

అచ్చంపేటటౌన్ : కాంగ్రెస్ ప్రభుత్వం యాదవులకు పెద్దపీట వేస్తామని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం పట్టణంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన యాదవుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని మాట్లాడారు. యాదవుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అధికారంలోకి రాగానే బీసీల రిజర్వేషన్లు పెంచాతామన్నారు. ఎంపీ అభ్యర్థి మల్లు రవిని గెలిపించాలని కోరారు. సీనియర్ నాయకులు కాశన్న యాదవ్, హలరాజు, నారాయణ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

'కాంగ్రెస్ పార్టీ ద్వారానే పేదల సంక్షేమం'

బల్మూరు: పేద ప్రజల సంక్షేమం కోసమే కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా రోడ్‌షో కార్యక్రమం నిర్వహించారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి మల్లురవిని ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. మల్లురవిని గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మండల పార్టీ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, ఎంపీపీ అరుణ, జిల్లా నాయకులు సుధాకర్‌గౌడ్, కాశన్నయాదవ్, నర్సింగ్‌రావు, మోహన్‌రెడ్డి, తిరుపతయ్య కిసాన్‌సెల్ అధ్యక్షుడు ఖదీర్, ఎంపీటీసీ కరీమాబేగం, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్‌గౌడ్, మండల ఉపాధ్యక్షుడు మశన్న, మండ లప్రధాన కార్యదర్శి సంపంగి రమేష్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్, ఐఎన్‌టీయూసీ మండల అధ్యక్షుడు చందునాయక్, సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు దేశ్యానాయక్, మండల కార్యదర్శి శంకర్‌నాయక్, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు ముస్లిం మైనార్టీల మద్దతు



నాగర్‌కర్నూల్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న తెలంగాణ హజ్ సొసైటీ కార్పొరేషన్ చైర్మన్ ఎండీ.బియాబన్ కుస్రో

నాగర్‌కర్నూల్ టౌన్, మే 11: రాష్ట్ర వ్యాప్తంగా పార్లమెంటు ఎన్నికల్లో ముస్లిం మైనార్టీలు కాంగ్రెస్ పార్టీకే మద్దతు ఇస్తున్నారని తెలంగాణ హజ్ సొసైటీ కార్పొరేషన్ చైర్మన్ ఎండీ.బియాబన్ కుస్రో తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్‌రెడ్డి నివాసంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్లమెంటు ఎన్నికల్లో ముస్లింలు బీఆర్ఎస్‌కు ఓటేస్తే అది బీజేపీకే పోతుందని పేర్కొన్నారు. అందుకు ముస్లిం మైనార్టీలు నాగర్‌కర్నూల్ పార్లమెంటు బీఆర్ఎస్ అభ్యర్థి మల్లు రవిని ఓటేసి గెలిపించాలని ఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎండీ.హబీబ్, జిల్లా హజ్ సొసైటీ నాయకుడు, ముస్లిం మత పెద్దలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

'పేదల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం'

ఉప్పునుంతల, మే 11: పేద ప్రజల సంక్షేమం కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమతుదన్ని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు మోపతయ్య అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మండల పరిధిలోని పిర్వాటోనిపల్లి గ్రామంలో ఉపాధిహామీ కూలీలతో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లురవికి మద్దుతుగా ఆయన ప్రచారం చేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఓటు వేయాలని ఓటర్లను ఆయన అభ్యర్థించారు. నిరంజన్ తదితరులు ఉన్నారు.

కేసీఆర్ పక్కన చేరిన ప్రవీణ్‌కుమార్‌ను ఓడించాలి

- తెలంగాణ ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ గజ్జెల కాంతం

నాగర్‌కర్నూల్ టౌన్, మే 11: ఎస్సీ, ఎస్టీ, బీసీల మీద పెత్తనం చేసిన కేసీఆర్ పక్కన చేరిన నాగర్‌కర్నూల్ బీఆర్ఎస్ అభ్యర్థి ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్‌ను ఓడించాలని తెలంగాణ ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గజ్జెల కాంతం పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్‌రెడ్డి నివాసంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సతీష్ మాదిగతో కలిసి జేఏసీ రాష్ట్ర చైర్మన్ గజ్జెల కాంతం విలేకరుల సమావేశం నిర్వహించారు. సతీష్‌మాదిగ మాట్లాడుతూ బీజేపీని గెలిపిస్తే భారత రాజ్యాంగాన్ని మార్చి మనువాదాన్ని చేరుస్తుందన్నారు. ప్రజలు ఆలోచించి నారగ్‌కర్నూల్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవికి ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుడు వరప్రసాద్, బంగారయ్య, తైలి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

వంశీచంద్ రెడ్డికి మద్దతుగా ప్రచారం

ఊర్కొండ, మే 11: పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబ్ నగర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి గెలుపు ఖాయమని డీసీసీ ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్ అన్నారు. శనివారం మండలంలోని గుండ్లగుంట పల్లి గ్రామంలో చల్లా వంశీచంద్ రెడ్డికి మద్దతుగా ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలు కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలవాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండల్, సాయిలు, వెంకటయ్య గౌడ్ ఉన్నారు.

'బీఆర్ఎస్‌కు క్రిస్టియన్ జేఏసీ సంపూర్ణ మద్దతు'

నాగర్‌కర్నూల్ టౌన్, మే 11: జిల్లా కేంద్రానికి చెందిన క్రిస్టియన్ జేఏసీ నాయకులు నాగర్‌కర్నూల్ పార్లమెంటు బీఆర్ఎస్ అభ్యర్థి ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్‌కు సంపూర్ణ మద్దతు తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎంబీ చర్చి ఆవరణంలో క్రిస్టియన్ మైనార్టీ జేఏసీ చైర్మన్, క్రైస్తవ ఉద్యమకారులు పోరం కన్వీనర్ అనిల్ కేర్నలీస్ ఆధ్వర్యంలో జేఏసీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. క్రిస్టియన్ జేఏసీ నాయకులు ఆంధ్రాన్, లూథర్ మోసెస్, స్వామిదాసు, మోజెస్‌దాస్, ఫిలిప్ డియోబాల్, ఎం.ఏ.జాన్సన్, పోచయ్య, మత్తయ్య, పాస్టర్లు దేవరాజు, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

- మంత్రి జూపల్లి కృష్ణారావు

పెద్దకొత్తపల్లి, మే 11 : గ్రామాల అభివృద్ధి, పేదల సంక్షేమం కాంగ్రెస పార్టీతోనే సాధ్యమవుతుందని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా మండల పరిధిలోని సాతాపూర్, పెద్దకొత్తపల్లి, దేవునితిర్మలాపూర్ గ్రామాల్లో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లురవికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను తప్పనిసరిగా నెరవేరుస్తుందన్నారు. కేంద్రంలో నరేంద్రమోడీ దేవునిపేరుతో రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. మాజీ సీఎం కేసీఆర్ గత పదేళ్లలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చకుండా తుంగలో తొక్కారని ఆయన ఆరోపించారు. ఎంపీ ఎన్నికల్లో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మల్లురవిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.

● బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిక

మండలంలోని వివిధ గ్రామాల నుంచి పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీపీ సూర్యప్రతాప్‌గౌడ్‌ల సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. పెద్దకొత్తపల్లి, వెన్నచెర్ల, మారేడుమానుదిన్నె తదితర గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సర్పంచ్‌లు ఆదెర్ల వెంకటేశ్వర్‌రెడ్డి, వి.సత్యం, పి.చిన్నయ్య,మాజీ ఎంపీటీసీ దండు నరసింహ, నాయకులు వెంకటయ్య గోపాల్‌రావు, శివరావు, వి.శ్రీనివాసులు, టి.కృష్ణయ్య, దండు చంద్రయ్య బొల్లె విష్ణు, మేకల చంద్రయ్య, మిద్దె చంద్రయ్య, పుట్ల ఆంజనేయులు, నరేందర్‌గౌడ్, రైతు సమన్వయ సమితి మండల మాజీ అధ్యక్షుడు ఎల్.లక్ష్మణ్ రావు, సీపీఐ నాయకులు శ్రీనివాసులు పాల్గొన్నారు.

సోనియమ్మ రుణం తీర్చుకుందాం

కోడేరు: తెలంగాణ రాష్ట్రం కోట్లాడి పోరాటాలు చేసి అమరులైన వారి త్యాగాలను గుర్తించి తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియమ్మ రుణం తీర్చుకుందామని రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శనివారం పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కోడేరు మండల కేంద్రంతోపాటు పలు గ్రామాలల్లో పర్యటించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లురవికి హస్తం గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. ముందుగా గ్రామంలోని పురవీధుల గుండా ర్యాలీగా తిరుగుతూ ఇంటింటికి వెళ్లి ఓటర్లను ఓటు వేయాలని అడిగారు. మాజీ ఎంపీపీ కే రామ్మోహన్‌రావు, సింగిల్ విండో డైరెక్టర్ ఎన్.మహేశ్వర్‌రెడ్డి, ఎన్‌వీ ఫౌండేషన్ చైర్మన్, బావాయిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ నక్క వేణుగోపాల్ యాదవ్, మండల కో ఆప్షన్‌మెంబరు అబ్దుల్ కరీం, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, నాయకులు జగదీశ్వర్‌రావు, చలపతిరావు, వెంకటస్వామి, సీపీఎం పార్టీ నాయకులు వి.రవి, లక్ష్మయ్య, నరసింహ, నాయకులు పాల్గొన్నారు.



పెద్దకొత్తపల్లిలో ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

కాంగ్రెస్‌తోనే సామాజిక న్యాయం

- పీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్

కల్వకుర్తి, మే 11 : దేశంలో కాంగ్రెస్‌తోనే సామాజిక న్యాయం సాధ్యమని పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి మల్లురవిని భారీ మెజార్టీతో గెలిపించాలని పీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, ఏఐసీసీ కార్యదర్శి మధుయాష్కీ గౌడ్, కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డిలు అన్నారు. రాష్ట్రంలో ప్రజలు మార్పు కోరుకుని కాంగ్రెస్‌ను గెలిపించారని, దేశంలో కూడా మోడీ మోసపూరిత వాగ్దానాలను ప్రజలు నమ్మడం లేదని మార్పు కోరుకుంటున్నారని వారు పేర్కొన్నారు. కల్వకుర్తి పట్టణంలో మాజీ మంత్రి జే.చిత్తరంజన్‌దాస్ నివాసంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాజీ మంత్రి చిత్తరంజన్‌దాస్, జడ్పీవైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్, పార్లమెంట్ ఎన్నికల కల్వకుర్తి ఇన్‌చార్జ్ ఇందిరాశోభన్, మాజీ సర్పంచ్ బ్యూంగి ఆనంద్‌కుమార్‌లతో కలిసి డీసీసీ ప్రచార కార్యదర్శి మధుయాష్కీ.గౌడ్, ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డిలు విలేకర్లతో మాట్లాడారు. కల్వకుర్తి పట్టణంలో 100పడకల ఆసుపత్రి, ఆమనగల్‌లో 50పడకల ఆసుపత్రి నిర్మించి ప్రజలకు మెరుగైన వైద్యమందేలా చూస్తామన్నారు. కేఎల్ఐలో రైతులకు రావాల్సిన భూనష్ట పరిహారాన్ని 19కోట్ల 41లక్షలు ఇటీవలే విడుదల చేయడం జరిగిందని పేర్కొన్నారు. కేఎల్ఐ డీ-82ను పర్తి చేసి 35వేల ఎకరాలకు సాగునీరందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలంతా మల్లురవిని భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. అనంతరం మాజీ మంత్రి చిత్తరంజన్‌దాస్, జడ్పీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్, పార్లమెంట్ కల్వకుర్తి ఇన్‌చార్జ్ ఇందిరాశోభన్‌లు మాట్లాడారు. కాంగ్రెస్ నాయకులు ఎస్.వెంకటేశ్వర్‌రావు, రవికాంత్‌గౌడ్, సురేందర్‌రెడ్డి, చంద్రకాంత్‌రెడ్డి, ముజీబ్, కృష్ణయ్య, శశికుమార్‌గౌడ్, మాజీ జడ్పీటీసీలు హరిదాస్, బాలస్వామిగౌడ్, తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మధుయాష్కీ గౌడ్

ఐపీఎస్ ఉద్యోగం వదిలి ప్రజా సేవకు వచ్చా

-కొల్లాపూర్ రోడ్‌షోలో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

కొల్లాపూర్, మే 11 : "నిరుపేద కుటుంబంలో పుట్టి కష్టపడి చదివి ఐపీఎస్ సాధించా. 26సంవత్సరాలపాటు ప్రభుత్వ ఉద్యోగం చేశా. కానీ ఇప్పుడు ఏమి ఆశించకుండానే పేద ప్రజలకు బడుగు బలహీన వర్గాలకు సేవ చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చా. ఎంపీ ఎన్నికల్లో ఆశీర్వదిస్తే పార్లమెంట్‌కు వెళ్లి వేల కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించి నాగర్‌కర్నూల్ పార్లమెంట్‌ను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని" బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ వెల్లడించారు. శనివారం సాయంత్రం కొల్లాపూర్ పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం నుంచి ఎన్‌టీఆర్ చౌరస్తా వరకు మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన రోడ్ షోకు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ కార్యకర్తలను, నాయకులను, ప్రజలనుద్దేశించి ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన గురుకుల పాఠశాలల్లో వేల మంది విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించానన్నారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్‌లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ఈ ప్రాంత వాడినైన తాను పోటీ చేస్తున్నానని, 24గంటలు ఈ ప్రాంత ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానని ఏ కష్టం వచ్చినా ఆదుకుంటానన్నారు. పోలీసులు అక్రమ కేసులు పెడితే తానే ముందుంటానని ఎవరూ అధైర్యపడాల్సిన పని లేదని ఆయన పేర్కొన్నారు.

బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా తాను గెలిచిన వెంటనే ఈ ప్రాంత నిరుద్యోగ సమస్యల పట్ల పోరాడుతానని, జీవో నెంబు 46బాధితులకు న్యాయం చేస్తానని ప్రజలంతా బీఆర్ఎస్‌ను ఆదరించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని, అబద్ధపు హామీలతో ప్రజలను విస్మరించిందన్నారు. అనంతరం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డిలను గజమాలతో సన్మానించారు. బీఆర్ఎస్ నాయకులు ఆంజనేయులుగౌడ్, ఎంపీపీ రజిత భాస్కర్‌గౌడ్, రంగినేని అభిలాష్‌రావు, నరేందర్‌రెడ్డి, కాటం జంబులయ్య, ముచ్చర్ల రాంచందర్‌యాదవ్, మునిసిపల్ బీఆర్ఎస్ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



కొల్లాపూర్ రోడ్‌షోలో ప్రజలనుద్దేశించి మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

కాంగ్రెస్‌తోనే ప్రజా సంక్షేమానికి గ్యారెంటీ

- ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్ రెడ్డి

బిజినేపల్లి, మే 11 : కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉంటే నిరుపేద ప్రజల సంక్షేమానికి గ్యారెంటీ ఉంటుందని ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్ రెడ్డి అన్నారు. పార్లమెంటు ఎన్నికల ప్రచారానికి చివరి రోజైన శనివారం మండలంలోని వట్టెం, కారుకొండ తదితర గ్రామాల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా సీనియర్ నాయకుడు మల్లు రవిని గెలిపిస్తే నాగర్‌కర్నూల్ నియోజక వర్గంలోని అన్ని వర్గాల ప్రజలకు సకాలంలో సంక్షేమ పథకాలు, నియోజక వర్గ అభివృద్ధికి ఆహర్నిషలు కృషి చేస్తారని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్‌లు పదేళ్ల అధికారంలో ఉండి ప్రజలను పట్టించుకోకుండా అందినకాడికి దోచుకున్నారని విమర్శించారు. రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా పాలన కొనసాగుతుందని, కేంద్రంలో రాబోయేది రాహుల్ గాంధీ ప్రధానమంత్రిగా కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆయన వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, వంగ లక్ష్మణ్ గౌడ్, చారకొండ వెంకటేష్, మాన్యానాయక్, కొండ మణెమ్మ, నాగేష్ సల్కేర్‌పేట గ్రామంలో ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి గ్రామ ఎంపీటీసీ ఆంజనేయులుతో కలిసి కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. శాయిన్‌పల్లిలో మాజీ సర్పంచ్ అవంతీశంకర్, గంగారంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కూచకుళ్ల సుహాసన్ రెడ్డి, బిజినేపల్లిలో ఉపసర్పంచ్ మిద్దె రాములు ప్రచారం చేశారు. వట్టెం మాజీ సర్పంచ్ అమృత్ రెడ్డి, భగవంత్ గౌడ్, నీలం రామకృష్ణ, ఆర్ఎంపీ తిరుపతయ్య, వినీత్ గౌడ్, కారుకొండలో మాజీ సర్పంచ్ శ్రీశైలం, ఎంపీటీసీ నాగమ్మ, నిరంజన్ రావు, ఖలీల్, శ్రీనివాస్ గౌడ్, మిద్దె మల్లేష్, మావిళ్ల విష్ణు ఉన్నారు.

● తిమ్మాజిపేట: కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీ పథకాలు ప్రతీ పేదోడికి అందుతున్నాయని ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డి అన్నారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న డాక్టర్ మల్లురవిని ఆశీర్వదించాలని, అందరూ ఏకమై గెలిపించాలని పిలుపునిచ్చారు. తిమ్మాజిపేట మండలంలోని కోడుపర్తి, అప్పాజీపల్లి, గోరిట గ్రామాల్లో శనివారం డాక్టర్ మల్లు రవికి మద్దతుగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా ప్రజలనుద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లయ్యగౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌బహదూర్, జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దానం బాలరాజు, మండల పార్టీ అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి, ప్రధాన కార్యదర్శి మాధవులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉస్మాన్, లక్ష్మీనారాయణ, కొండా నగేష్, భాస్కర్‌గౌడ్, వివేక్‌రెడ్డి, ఎల్లారెడ్డి, భాస్కర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, ఎస్.మనోహర్, సహదేవ్, వరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



వట్టెంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి

ఎన్నికల సిబ్బందికి మూడవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ



మూడవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియన పరిశీలిస్తున్న కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

నాగర్‌కర్నూల్, మే 11 (ఆంధ్రజ్యోతి) : నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల సందర్భంగా పోలింగ్ సిబ్బందికి సంబంధించిన మూడవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను ఎన్నికల పరిశీలకుడు రుచేస్‌జైవన్షీ, జిల్లా రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ పర్యవేక్షించారు. శనివారం జిల్లా సమీకృత కలెక్టరేట్‌లోని ఎన్ఐసీ హాల్‌లో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి ఎన్నికల నిబంధనల ప్రకారం పారదర్శకంగా ఎన్ఐసీ సాఫ్ట్‌వెర్ వినియోగిస్తూ ఆన్‌లైన్‌లో పోలింగ్ సిబ్బందికి సంబంధించిన మూడవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ నాగర్‌కర్నూల్, కొల్లాపూర్, అచ్చంపేట నియోజకవర్గాలకు సంబంధించి మొత్తం 905 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి మూడవ విడత ర్యాండమైజేషన్ ద్వారా ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఐదు నియోజకవర్గాలకుగాను 1038 టీమ్‌లను ఏర్పాటు చేయడం జరిగిందని, 905 పోలింగ్ కేంద్రాలున్నాయని వీటికి ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్, ఓపీవోలను కేటాయించడం జరిగిందని తెలిపారు. ఒక్కో పోలింగ్ బృందంలో ఒక ప్రిసైడింగ్, ఒక సహాయ ప్రిసైడింగ్ అధికారి, ఇద్దరు పోలింగ్ సిబ్బంది ఉంటారని పోలింగ్ సిబ్బందికి సూక్ష్మ పరిశీలకులకు ఆయా రిటర్నింగ్ అధికారులు ఆదివారం పోలింగ్ మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో ఉత్తర్వులు అందజేస్తారన్నారు. పోలింగ్ సిబ్బంది ఆ ఉత్తర్వుల మేరకు చెక్‌లిస్ట్ ప్రకారం పోలింగ్ మెటీరియల్, ఈవీఎంలను సరి చూసుకుని ఆయా కేంద్రాలకు వెళ్లాలని తెలిపారు. అదనపు కలెక్టర్లు కుమార్ కుమార్‌దీపక్, సీతారామారావు, అధికారులు పాల్గొన్నారు.

'సబ్బండ వర్గాలకు బీఆర్ఎస్ అండ'

బిజినేపల్లి, మే 11 : రాష్ట్రంలోని సబండ వర్గాలకు బీఆర్ఎస్ అండగా నిలిచిందని నా గర్‌కర్నూల్ జిల్లా ఎంపీటీసీల సంఘం జిల్లా కన్వీనర్ మంగి విజయ్ అన్నారు. మండల కేంద్రంలో శనివారం ఇంటింటికి తిరిగి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు. పాలెంలో ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్, గంగారం, పోలేపల్లి గ్రామాల్లో మాజీ సర్పంచులు శేఖర్ రెడ్డి, ఆశోక్‌లు ప్రచారం చేశారు. ప్రచారం చేసిన వారిలో బీఆర్ఎస్ నాయకులు పులేందర్ రెడ్డి, బత్తుల వెంకటేష్ తదితరులు ఉన్నారు.

మత్స్యకారులు తమ వృత్తిలో నైపుణ్యం సాధించాలి

లింగాల, మే 11 : వృత్తినే నమ్ముకుని జీవిస్తున్న మత్స్యకారులు తమ వృత్తిలో నైపుణ్యం సాధించినప్పుడే ప్రమాదాలను నివారించి మనుగడ సాధించవచ్చునని మత్స్య సహకార సంఘాల బలోపేతానికి ప్రతీ ఒక్కరు కృషి చేయాలని మత్స్యశాఖ విశ్రాంత డీడీ మహిపాల్ అన్నారు. శనివారం లింగాలలో మత్స్యశాఖలో వస్తున్న నూతన ఆవిష్కరణలపై మత్స్యకార సహకార సంఘాల సభ్యులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు కొండమోని సత్యంముదిరాజ్ మాట్లాడుతూ సొసైటీలకు ప్రభుత్వం ఇస్తున్న చేప పిల్లలు, రొయ్యలు నాసిరకం కావడం చేత సంఘాలు లాభపడడం కన్న నష్టాలే చవిచూస్తున్నాయని దాంతో మత్స్యకారులు ఆర్థికంగా బలపడాలని ప్రభుత్వం లక్ష్యం నెరవేరడం లేదన్నారు. సంఘాలకు చేప పిల్లలకు బదులుగా నగదు రూపంలో డబ్బులు చెల్లించినట్లయితే నాణ్యమైన చేప పిల్లలు సొసైటీ వారే కొనుగోలు చేసి చెరువులో పెంచుకుని లాభాలు పొందే అవకాశం ఉందన్నారు. ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని చెబుతూ క్షేత్రస్థాయిలో తాము ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు.

ఈ కార్యక్రమంలో లింగాల మాజీ ఉప సర్పంచ్ కొండమోని చంద్రమ్మ, మండల ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు కొండమోని సత్యం, లింగాల మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు అల్లె శ్రీను, గడ్డిపోగుల ఎల్లయ్య, మదనమోని తిరుపతయ్య, కొండమోని సుక్కయ్య, మాడిచెట్టు మోహన్, గడ్డిపోగుల రాము తదితరులు పాల్గొన్నారు.

'విద్యాశాఖ కమిషనర్‌పై చర్యలు తీసుకోవాలి'

చారకొండ, మే 11: రాష్ట్రంలో ఉపాధ్యాయుల పదోన్నతుల సంక్షోభానికి కారణమైన విద్యాశాఖ కమిషనర్‌పై చర్యలు తీసుకోవాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర నాయకుడు ఎ.చిన్నయ్య, మండల అధ్యక్షుడు ఎస్. మహిపాల్‌నాయక్ అన్నారు. శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ పదోన్నతులు పొందడానికి టెట్ అర్హత సాధించాలని హైకోర్టు తీర్పు వలన నిలిచిపోయిన పదోన్నతుల ప్రక్రియను పునరుద్ధరించడానికి ఏ క్యాడర్ అవసరమో ఎస్సీటీఈ నుంచి వివరణ తీసుకోవాలన్నారు. ఉపాధ్యాయ సంఘాలు పలు మార్లు అభ్యర్థించిన మీదట ఫిబ్రవరి 14న విద్యాశాఖ కమిషనర్ ఎస్సీటీఈకి వివరణ కోరుతూ లేఖ రాశారని, అదికూడా సమగ్రంగా రాయలేదన్నారు. అందులో అన్ని అంశాలను పేర్కొనలేదని అన్నారు. మార్చిలో టెట్ నోటిఫికేషన్ ఇచ్చిన ఇన్ సర్వీస్ టీచర్లు టెట్‌కు దరఖాస్తు చేయాలని చేస్తే ఏ క్యాటగిరి టీచర్లు చేయాలని ఉపాధ్యాయులు తీవ్ర అందోళను గురవుతున్నారని అన్నారు. టీఎస్ యూటీఎఫ్ నాయకులు పి. అంజయ్య, రవీందర్, తిరుపతి, కోట్య, అంజయ్య, శంకర్ తదితరులున్నారు.

'కేంద్రంలో వచ్చేది ఇండియా కూటమి'

పెంట్లవెల్లి, మే 11 : కేంద్రంలో ఇండియా కూటమి ప్రభుత్వం వస్తుందని సీపీఎం జిల్లా నాయకుడు ఈశ్వర్ అన్నారు. శనివారం మండల పరిధిలోని కొండూరు గ్రామంలో ఉపాధి కూలీలతో సమావేశం నిర్వహించారు. ఈ ఎన్నికల్లో ఇండియా కూటమి అభ్యర్థి మల్లురవిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని ఆయన సూచించారు. మాజీ సర్పంచ్ నల్లపోతుల గోపాల్, గ్రామ అధ్యక్షుడు రవి, వర్దయ్య, సీపీఎం నాయకులు ఎల్లగౌడ్, ఖలీల్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ ఆధ్వర్యంలో ప్రచారం

అచ్చంపేటటౌన్, మే 11: ఇండియా కూటమి అభ్యర్థి మల్లురవిని భారీ మెజార్టీతో గెలిపించాలని సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు శివశంకర్ అన్నారు. ఇండియా కూటమి అభ్యర్థి మల్లురవికి మద్దతుగా శనివారం పట్టణంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. భారీ మెజార్టీతో మల్లురవిని గెలిపించాలని కోరారు. నాయకులు ఎండీ రఫీ, శ్రీనివాసులు, నరేష్, ప్రేమ్‌కుమార్, ఏకాంబరం తదితరులు పాల్గొన్నారు.

మతతత్వ, నియంత పార్టీలకు చరమగీతం పాడుదాం

కొల్లాపూర్, మే 11 : ఎంపీ ఎన్నికల్లో మతతత్వ, నియంత పార్టీలకు ఓటు ద్వారా ప్రజలు బుద్ధి చెప్పాలని కాంగ్రెస్ నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవిని గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి.ఖదీర్ పిలుపునిచ్చారు. శనివారం కొల్లాపూర్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకుడు ఎండి.ఖదీర్ నేతృత్వంలో మోటారు బైక్ ర్యాలీ నిర్వహించి కాంగ్రెస్ పార్టీకే ఓటు వేయాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి.మక్బూల్, తాహెర్‌పాష, మహెమూద్, నజీర్, షాకీర్, జుమ్రు, సాధిక్, షాకీర్, వసీమ్, ఖాదర్‌పాష, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ నర్సుల దినోత్సవం

కల్వకుర్తి, మే 11 : కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో శనివారం అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఫ్లోరెన్స్ నైటింగేల్ చిత్రపటానికి డీసీహెచ్ఎస్ డాక్టర్ రమేష్‌చంద్ర, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శివరాంలు ఆమె చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె సేవలను కొనియాడారు. డాక్టర్ స్వర్ణలత, డాక్టర్ యశోదబాయి, నర్సింగ్ సూపరింటెండెంట్ ప్రభావతి, నర్సులు పాల్గొన్నారు.

'బీజేపీ, బీఆర్ఎస్ అభ్యర్థులను ఓడించాలి'

అమ్రాబాద్, మే 11: భారత రాజ్యాంగాన్ని వ్యతిరేకించి బీజేపీ, బీఆర్ఎస్ అభ్యర్థులను ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని అచ్చంపేట నియోజకవర్గం కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు చింతల రాజగోపాల్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శనివారం అమ్రాబాద్ మండల కేంద్రంలో రాజగోపాల్ విలేకరులతో మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా వివిధ సందర్భాల్లో భారత రాజ్యాంగాన్ని మార్చాల్సిందేనని ఈ రెండు రాజకీయ పార్టీల ముఖ్య నేతలు బహిరంగంగా అభిప్రాయాలను వ్యక్తం చేశాయని ఆయన అన్నారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవికి మాదిగ సామాజిక వర్గం ప్రజలందరూ ఓటు వేసి గెలిపించాలని రాజగోపాల్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ నియోజకవర్గం ఎస్సీ సెల్ నేతలు మాజీ సర్పంచ్ వెంకటయ్య, శ్రీనివాసు, వెంకటయ్య, రాజు, జగదీష్ లు ఉన్నారు.

ఈ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేద్దాం



ప్రచారం నిర్వహిస్తున్న యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కాయితీ ఆశాదీప్‌రెడ్డి

కల్వకుర్తి, మే 11 : నాగర్‌కర్నూల్ గడ్డపై సబ్బండ వర్గాలకు అండగా ఉండే కాంగ్రెస్ జెండాను ఎంపీ ఎన్నికల్లో ఎగురవేయాలని యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కాయితీ ఆశాదీప్‌రెడ్డి కోరారు. ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లురవిని భారీ మెజార్టీతో గెలిపిస్తే ఈ ప్రాంతం అభివృద్ధిలో అగ్రగామిగా నిలుస్తుందని పేర్కొన్నారు. కల్వకుర్తి మండలం తాండ్ర గ్రామంలో శనివారం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి మల్లురవికి మద్దతుగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాయితీ విజయ్‌కుమార్‌రెడ్డితో కలిసి యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కాయితీ ఆశాదీప్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజలంతా మే 13న ఓట్లు వేయాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

చారకొండ, మే 11: పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా మండలంలో కాంగ్రెస్ శ్రేణులు నాగర్‌కర్నూల్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి మల్లు రవికి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. శనివారం మండల కేంద్రంలో అచ్చంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండె వెంకట్‌గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు జమ్మికింది బాల్‌రాంగౌడ్‌ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నాగర్‌కర్నూల్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి మల్లు రవికి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎంపీటీసీ గ్యార లక్ష్మణ్, సింగిల్‌విండో డైరక్టర్ జగన్‌మోహన్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పానుగంటి అంజయ్య, జేసీబీ వెంకటయ్యగౌడ్, కేశమోని శంకర్‌గౌడ్ సత్తార్, ఏముల రవి, గుండె రామకృష్ణ, పల్స రాములుగౌడ్, వీరబోజ, వెంకటేష్, ప్రసాద్‌గౌడ్, సుంకరి రామకృష్ణ, అశోక్‌గౌడ్ పాల్గొన్నారు.

● జూపల్లిలో..

కల్వకుర్తి నియోజకవర్గం చారకొండ మండలంలోని జూపల్లిలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు జూపల్లి వెంకటయ్యయాదవ్, జిల్లా నాయకుడు ముస్తఫముజ్జుబాయిలు నాగర్‌కర్నూల్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి మల్లు రవికి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎంపీ అభ్యర్థి మల్లు రవిని నాగర్‌కర్నూల్ ఎంపీగా భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఎలుక రాంచెంద్రి, సిరాజ్, మల్లయ్య, వెంకటయ్య, అక్రం, మల్లికార్జున్, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

'కాంగ్రెస్‌తోనే బలహీన వర్గాల అభివృద్ధి'

పెద్దకొత్తపల్లి, మే 11 : బడుగు బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి కేవలం కాంగ్రెస్‌తోనే సాధ్యమవుతుందని ఎంపీపీ సూర్యప్రతాప్‌గౌడ్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మండల పరిధిలోని వెన్నచెర్ల గ్రామంలో డాక్టర్ మల్లు రవికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. జరగబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు తగిన బుద్ధి చెప్పి హస్తం గుర్తుపై ఓటు వేసి డాక్టర్ మల్లురవిని నాగర్‌కర్నూల్ ఎంపీగా భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఎంపీటీసీ రవికుమార్, నాయకులు ముచ్చపోతుల శంకర్, మల్లేష్, బైరాములు, భాస్కర్, పెద్ద సుల్తాన్, ఈ.స్వామి, ఎండి.నిరంజన్, బి.కిషన్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఇంటింటి ప్రచారం

చారకొండ, మే 11: మండల పరిధిలోని గోకారంలో బీజేవైఎం మండల వైస్ ప్రెసిడెంట్ బొడ్డుపల్లి వెంకటేష్‌చారి ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు శనివారం నాగర్‌కర్నూల్ బీజేపీ ఎంపీ అభ్యర్థి పోతుగంటి భరత్‌ప్రసాద్‌కు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు గజ్జె వెంకటయ్యగౌడ్, బీజేపీ కల్వకుర్తి ఇన్‌చార్జి శేఖర్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, బూత్‌కమిటీ అధ్యక్షుడు హరిబాబు, రాములు, నారోజు వెంకటేష్‌చారి, బాదగోని వెంకటయ్య, రామకృష్ణ, సిద్ధు, శ్రీరాములు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

'ప్రవీణ్‌కుమార్‌కు మద్దతుగా నిలవండి'

కల్వకుర్తి, మే 11 : ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందాలంటే బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు, మాజీ సర్పంచ్ ఎముక జంగయ్య కోరారు. కల్వకుర్తి మండల పరిధిలోని జిల్లెల గ్రామంలో ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించి ఆయనకు ఓటు అభ్యర్థించారు. ఎంపీటీసీ కోట, శేఖర్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్‌లు రాజు, పాండుగౌడ్, నాయకులు రమేష్, జంగయ్య గౌడ్, ఆంజనేయులు, కృష్ణయ్య, లక్ష్మయ్య, నరేష్, శేఖర్‌గౌడ్, ఆంజనేయులు, వినయ్, రాజు, శ్రీనివాసులు పాల్గొన్నారు.